

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,18 మే 2025

8 పేజీలు


## చరిత్రలో నిలిచిపోయేలా...

# కడప మహానాడు

- యనమల ఇంట్లో ప్రత్యేక సమావేశం
- 18, 19,20 తేదీలలో నియోజకవర్గాల్లో మినీ మహానాడు
- 22న జిల్లాస్థాయిలో మినీ మహానాడు
- పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం... ఆలోచనలకు ఆమోదం



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన తర్వాత తెలుగుదేశం పార్టీ తొలి మహానాడు ను ఈనెల 27,28,29 తేదీలలో అత్యంత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం ఆదేశంపై జిల్లాలో ఏర్పాట్లపై ముఖ్య నేతలతో శనివారం యనమల రామకృష్ణుడు తిమ్మాపురంలోని ఆయన స్వగృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కడపలో మొదటిసారి నిర్వహిస్తున్న ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతానికి ప్రతిఒక్కరు ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆదిశగా ఏర్పాట్లనుసమీక్షించారు. ఈనెల 18,19,20 తేదీలలో ఆయా నియోజకవర్గాల వారిగా మినీ మహానాడు సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈనియోజకవర్గాల సమావేశంలో ప్రాంతీయంగా ముఖ్యమైన ప్రతిపాదనలు చర్చించి వాటిని ఈనెల 22వ తేదీన జరిగే జిల్లా స్థాయి మినీ మహానాడు సమావేశంలో బలపరచనున్నారు. ఇది పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని పెంచడం, నూతన ఆలోచనలకు ఆమోదం తెచ్చే విధంగా కీలకంగా ఈ సమావేశాలు మారనున్నాయి. వీటికి సంబంధించిన ఏర్పాట్లపై ముఖ్య నేతలు చర్చించారు. ఈ సమీక్షలో పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, మాజీ మంత్రి, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప,

- తరువాయి 2లో..

## వేడి నుండి ప్రజలకు

# ఉపశమనం కలిగించేలా చర్యలు

-నిడదవోలు మున్సిపల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
-ఎండ తీవ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సంరక్షణ గురించి వివరించిన మంత్రి దుర్గేష్
-అధిక ఉష్ణోగ్రతలు నివారించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపు
-బీట్ ది హీట్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ



**నిడదవోలు,మేజర్న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు బీట్ ది హీట్ కార్యక్రమం ద్వారా ఉష్ణతాపం నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. శనివారం నిడదవోలు పట్టణంలోని బాలాజీనగర్‌లో ఎండనుండి తట్టుకోండి (బీట్ దిహీట్) అనే థీమ్‌తో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రికందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. అనంతరం వృద్ధులు,చిన్నారులు, బహిరంగ పనిదారుల రక్షణ మనకర్తవ్యం అనేనినాదంతో నిడదవోలులోని "చర్ల సుశీల వృద్ధాశ్రమంలోని" వృద్ధులకు మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా పండ్లు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపును సందర్శించారు. అనంతరం వేసవి తీవ్రతను తట్టుకునే విధంగా వారి శరీరం డీహైడ్రేట్ అవ్వకుండా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్(ORS) ప్యాకెట్లు అందించారు. ప్రజలు ఉష్ణతాపం నుండి ఉపశమనం పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటడమే గాక వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేసి వేసవి వడగాల్పుల వల్ల కలిగే అనర్థాలకు సంబంధించిన నినాదాలు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు వడ దెబ్బన బారిన పడకుండా ఉండేలా చైతన్యం కలిగించారు.

కార్యక్రమంలో ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణవేణి, మున్సిపల్ కౌన్సిలర్లు,కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను కలిసిన విద్యుత్ మీటర్ రీడర్స్..

- మీ సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తా...
- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ, మేజర్న్యూస్** : కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్‌ని కాకినాడ ఆయన కార్యాలయంలో విద్యుత్ మీటర్ రీడర్స్ మర్యాద పూర్వకంగా కలిసి విద్యుత్ మీటర్ రీడర్ సమస్యలపై లెటర్ ఇవ్వడం జరిగింది. దీనిపై ఎంపీ ఉదయ్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ మీగురించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టిలో ఉందిఅని,ఇదే విషయం విద్యుత్ శాఖమంత్రి కూడాచెప్పడం జరిగిందని చెప్పారు. మీకు ఉద్యోగ భద్రతకల్పిస్తామనిహామీ ఇచ్చారు. అనంతరం విద్యుత్

- తరువాయి 2లో..

## స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్‌తో

# సీఎం చంద్రబాబు

**- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్**










**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** :

స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్‌లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఒక ప్రత్యేక అంశంతో నిర్వహించడం జరుగుతోందని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోనల్ ప్రత్యేక అధికారి అజయ్ జైన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు మేరకు ప్రతి నెల మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమం శనివారంతుని నియోజకవర్గం తుని ఏరియా ఆసుపత్రిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రం జోనల్ అధికారి,అజయ్‌జెన్,జిల్లా ప్రత్యేక అధికారి జి.వీం పాండ్యన్, కాకినాడపార్లమెంట్‌సభ్యులు తంగిళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌జిల్లా కలెక్టర్ షణ్మోహన్, తుని మున్సిపల్ చైర్మన్‌నార్ల భువనసుందరి

- తరువాయి 2లో..

## పచ్చదనం పెంపునకు ప్రతిన బూనుదాం

- స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కమిషనర్ కేతన్ గార్గ్
- వేసవి కాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు : జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్నరాముడు
- పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత : ఎమ్మెల్సీ సోమువీర్రాజు



**రాజమహేంద్రవరం, మేజర్న్యూస్** : మొక్కలను పెంచి పచ్చదనాన్ని పంచే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలని కమిషనర్ కేతన్ గార్గ్ సూచించారు. 16వ వార్డు ఆవావాంబే గృహ సముదాయాల వద్ద శనివారం 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర'లో భాగంగా చేపట్టిన బీట్‌ద హీట్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు,

- తరువాయి 2లో..

# స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్‌తో సీఎం చంద్రబాబు

**మొదటిపేజి తరువాయి**

హాజరయ్యారు. "బీట్‌దిహీట్" థీమ్‌తో నిర్వహించినఈనెల కార్యక్రమం లో భాగంగా తుని ఏరియా ఆసుపత్రిలో వయోవృద్ధుల వైద్య శిబిరాన్నికాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగిళ్ళ ఉదయ్ శ్రీనివాస్.. హౌసింగ్ ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, తుని మున్సిపల్ చైర్మన్ నార్ల భువన సుందరిలతో కలిసి ప్రారంభించారు.మహిళా అభివృద్ధి- శిశు సంక్షేమ శాఖ ద్వారా గర్భిణీ, బాలింతలు రక్తహీనత లోపాన్ని అధిగమించేందుకు అవసరమైన బాల సంజీవని పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు నిర్వహించిన వైద్య శిబిరంలోని వృద్ధులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏరియా ఆసుపత్రి ఆవరణంలో మొక్కను నాటారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. మేనెల ముడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి వడగాల్పులు, తీవ్ర ఉష్ణోగ్రతల సమయంలో వాతావరణ శాఖ జారీ చేసే సూచనలు, హెచ్చరికలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తుని ఏరియా ఆసుపత్రిలోని పారిశుధ్య కార్మికులకులను అజయ్ జైన్, వీరపాండ్యన్, ఎంపీ. ఉదయ్ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సత్కరించారు.అనంతరం ఏరియా ఆసుపత్రిలోని ఎంసీహెచ్ బ్లాక్‌లో గర్భిణీ,బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలను, మరుగుదొడ్లును పరిశీలించి వైద్య అధికారులతో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. అనంతరం రాజా రాజుబాబు మున్సిపల్ పార్కులో వర్షం నీరు వృధాగా పోకుండా ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను జోనల్ ప్రత్యేక అధికారి అజయ్ జైన్.. జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మున్సిపల్ చైర్మన్ నార్ల భువన సుందరితో కలిసి ప్రారంభించారు. అనంతరం పేద ప్రజలకు తక్కువ ధరకే ఆహారాన్ని అందిస్తున్న అన్నా క్యాంటిన్ లోని వసతులు, భోజనం నాణ్యతను, వేసవి దృష్ట్యా అన్నా క్యాంటీన్ దగ్గర ఏర్పాటుచేసిన ప్రత్యేక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోనల్ ప్రత్యేక అధికారి, అజయ్ జైన్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఒక ప్రత్యేక అంశంతో నిర్వహిస్తున్నామన్నారు. మే నెల ముడో శనివారం "బీట్ ది హీట్" థీమ్ తో రాష్ట్రమంతా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా తీవ్ర ఉష్ణోగ్రతలు నెలకొన్న ప్రతికూల పరిస్థితులను అధిగమించే లక్ష్యంతో వడగాల్పులు, తీవ్ర ఉష్ణోగ్రతలు నెలకొన్న సందర్భాల్లో వాతావరణ శాఖద్వారాజారీ చేసిన సూచనలు హెచ్చరికలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎండ వేడి, తీవ్ర ఉష్ణోగ్రతల నుంచి చిన్నపిల్లలు, వృద్ధులకు ఉపశమనం పొందేందుకు ఇంటి మిద్దేలపై మొక్కలు పెంచడం, రూఫ్ టాప్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ట్రాఫిక్ జంక్షన్లు, అన్నా క్యాంటీన్లు ఇతర కార్యాలయల వద్ద షేడ్ నెట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ బిల్డింగ్స్ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.

కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కాకినాడ జిల్లాలో సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కాకినాడ జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలలో తుని ఏరియా ఆసుపత్రి ఆయుష్మాన్ భారత్ పథకానికి నోడల్ ఆసుపత్రిగా వ్యహరిస్తుందన్నారు. ఈ ఆసుపత్రి ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించి సుమారుగా6లక్షల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఎంపీ తెలిపారు. ఈ ఆసుపత్రి ద్వారా గర్భిణీలకు, చిన్నారులకు ప్రత్యేక ఓపి నిర్వహిస్తు మంచి వైద్య సేవలు అందిస్తుందన్నారు. భవిష్యత్తులో తుని ఏరియా ఆసుపత్రిని కూటమి ప్రభుత్వం మరింతర అభివృద్ధి చేసేదు ప్రణాళిక ప్రకారం కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా జె.నరసింహ నాయక్, డీసీహెచ్ఎస్ డా. ఎన్.స్వప్న, తుని మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటరావు, తహసీల్దార్ జీ.వీ.ఎస్.ప్రసాద్, తుని ఏరియా ఆసుపత్రి వైద్య అధికారులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరుకున్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మెర్లపాలెం కార్యకర్తలు



**రావులపాలెం,మేజర్‌న్యూస్** : ఇటీవల జనసేన లోకి జాయిన్ అయిన మెర్లపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో గోపాలపురం ఆయన ఇంటి వద్ద పార్టీలో చేరారు. జనసేన పార్టీ సభ్యత్వం మీటింగ్ అని చెప్పి తీసుకెళ్ళి కండువాలు వేశారని, మేము ఎప్పుడూ మీతోనే మీ వెంటే ఉంటామని జగ్గిరెడ్డికి కార్యకర్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీర్రాజు, నాని, సునీల్, చంటి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల భుజస్కందాలపై పరిసరాల పరిశుభ్రత




తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కార్యాలయం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పరిసరాల పరిశుభ్రత పారిశుధ్య కార్మికుల బుజస్కందాలపై ఉందనిఅన్నారు.ముందుగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర భవన,ఇతర నిర్మాణ కార్మికుల చైర్మన్ గా నియమించిన వలవల బాబ్జినీ,ఆంధ్రప్రదేశ్ టైలరింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా పదవి అందుకున్న ఆకాశపు స్వామికి శాలువాగప్పి పుష్పగుచ్చం అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మునిసిపల్ పారిశుధ్య ఉద్యోగస్తులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. బలుసులమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర మొక్కలు నాటారు. అక్కడనుండిర్యాలీగా తాడేపల్లిగూడెం పోలీస్ స్టేషన్ దగ్గర బొలిశెట్టి శ్రీనివాస్ సేవా సమితి ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతాఆంధ్రరాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా నిలపాలంటే స్వచ్ఛ నియోజకవర్గానికి ప్రజలు నడుంబిగించాలని, మనం స్వచ్ఛంగా ఉన్న నాడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన కోరారు. పరిసరాల పరిశుభ్రత పారిశుధ్య కార్మికుల బుజ స్కంధాలపై ఉందని, కార్మికులు ఆరోగ్యంగా ఉన్ననాడే నియోజకవర్గ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. గడిచిన ప్రభుత్వ వైఫల్యాల వల్ల నియోజకవర్గంలో లక్ష టన్నుల చెత్త పేరుకుపోయిందని అన్నారు. ప్రభుత్వం భూమిని సేకరించి అందులో 10 ఎకరాలను కంపోస్ట్ యాడ్,మరో 4 ఎకరాలను విద్యుత్ ప్లాంట్‌ల నిర్మాణానికి 2014 నుండి 19 వరకు కౌన్సిల్ తీర్మానం చేసి అమలు జరపడానికి సిద్ధంగా ఉండగా గత ప్రభుత్వం ఈ పనులను తుంగలో తొక్కిందని ఆయన అన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా...
# కడప మహానాడు

**మొదటిపేజి తరువాయి**

కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు, పిఠాపురం మాజీశాసనసభ్యులు ఎస్వీఎస్ వర్మ,తెదేపా రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, తెలుగుదేశం నాయకులు బోళ్ల కృష్ణమోహన్ ఉన్నారు.

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను కలిసిన
# విద్యుత్ మీటర్ రీడర్స్..

**మొదటిపేజి తరువాయి**

మీటర్ రీడర్స్ నాయకులు మాట్లాడుతూ మాపరిస్థితి విద్యుత్ సంస్థలో మీటరు రీడర్‌గా ఒక్కొక్కరు 30సంవత్సరాలు లేక 25 సంవత్సరాలుగా చేస్తున్నాము అని, మాకు ప్రీపెయిడ్ మీటర్లు రావడం వల్ల మేము జీవన ఉపాధి కోల్పోతున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి,మొత్తం మీటర్ రీడర్స్ 4,500 మంది పనిచేస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మేటర్ రీడర్లకి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీస్ రేటు రద్దుచేసి సరైన పనికి సరైన వేతనం ఇవ్వాలని,ఈ4500 కుటుంబాలనుఆదుకోవాలని, విద్యుత్ సంస్థలోనే ప్రత్యామ్నాయం చూపించాలని కోరడం జరిగింది అన్నారు. అలాగే డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి ప్రత్యేకంగా నేను తీసుకొని వెళ్తానని, సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడ తీసుకు వెళ్తానని కాకినాడ పార్లమెంట్ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మాట ఇవ్వడం జరిగినది అన్నారు. కాకినాడ సర్కిల్ మీటర్ రీడర్స్ అందరూ కూడా వినతి పత్రం ఇవ్వటం జరిగినది.

ఈ కార్యక్రమంలోజగ్గంపేటడివిజన్‌యూనియన్ ప్రెసిడెంట్ పసగడుగుల నానాజీ, సెక్రటరీ సత్తిబాబు, కాకినాడ డివిజన్ వీరబాబు, శాస్త్రి, పిఠాపురం సెక్షన్ మాధవ, బాబి మరియు విద్యుత్ మీటర్ రీడర్స్ పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపునకు ప్రతిన బూనుదాం

**మొదటిపేజి తరువాయి**

ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలసి ఆయన పాల్గొన్నారు. తొలుత బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నగరంలో పటిష్టంగా అమలుపరుస్తున్నట్లు చెప్పారు.ఇందులో భాగంగా ఈమూడో శనివారం 'బీట్ దహీట్' క్యాంపెయిన్ నిర్వహించుకున్నట్లు వెల్లడించారు.వేసవి ఎండల రీత్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. నగరవ్యాప్తంగా ఇప్పటికే 40 చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పలు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులకు ఎండతీవ్రత లేకుండా ఉండేందుకు నెట్లను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాజమహేంద్రవరం నగరంతో పాటు చుట్టూ ఉన్న మరో 10 పంచాయతీలు కలుపుకుని మొత్తం 6,560 రెయిన్ వాటర్‌హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపట్టడం సంతోషదాయకమ న్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణ, కాలుష్య రహిత సమాజ నిర్మాణ కోసం ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఒక మొక్కను నాటాలన్నారు. మొక్కలను నాటి వదిలేయడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర గ్రేడింగ్ లో రాజమహేంద్రవరం మెరుగైన ఫలితాలు కనబరచడం సంతోషదాయకమన్నారు. నగరపాలక సంస్థ అధికారులు, ప్రజల సహకారంతోనే ఇది సాధ్యపడిందన్నారు. అనంతరం ప్రజల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం స్థానికులతో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, సెక్రటరీ జి.శైలజావల్లి, సూపరిటెండింగ్ ఇంజనీర్ ఎం.సీహెచ్.కోటేశ్వరరావు, ఎంహెచ్ఓ వినూత్న, నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ యానపు యేసు, డివిజన్ ఇంఛార్జి వరప్రసాద్, ఇతర అధికారులు, పెద్దసంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో తిరంగా ర్యాలీ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్** : ఆపరేషన్ సింధూరు విజయవంతమైన సందర్భంగా మండల కేంద్రమైన ఏలేశ్వరంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. శనివారం సాయంత్రం జిల్లా ఎంపీపీల సమైక్య అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి సారధ్యంలో ఏర్పాటు చేసిన తిరంగా ర్యాలీని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రధాన రహదారిలో కొనసాగిన ఈ ర్యాలీకి నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైనిక బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ భారతదేశం సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. ఎమ్మెల్యే సత్యప్రభ కూటమి శ్రేణులతో కలిసి దేశభక్తి నినాదాలతో శాంతియుత ర్యాలీ చేపట్టారు. భారత్ ఆర్మీ పాకిస్తాన్ తీవ్రవాదులపై జరిపిన దాడిలో అమరులైన సైనికుల మృతికి పార్టీ శ్రేణులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు గుమ్ములూరు యతేంద్ర,కె సుబ్బారావులని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కశ్మీర్లో అమాయకులను బలితీసుకున్న పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పిన ప్రధాని మోదీ ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన త్రివిధ దళాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. శత్రుదేశంపై ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడిన వీర జవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. తీవ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యపై హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో జరిగిన ఈ యుద్ధంలో భారత్ సాధించిన అతిపెద్ద విజయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,కూటమి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు,మేడిశెట్టి బాబీ,బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి, వెన్నా శివ,పర్వత సురేష్, బద్ది రామారావు వివిధ స్వచ్ఛంద సంఘాల నాయకులు,భారీ సంఖ్యలో మహిళలు,పట్టణ పౌరులు,నియోజకవర్గ కూటమి నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతీఒక్కరి బాధ్యత





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని మొక్కలు పెంచి పచ్చదనాన్ని పెంచే కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలని, పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణఆంధ్రలో చేపట్టిన బీట్‌ద హీట్ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహశీల్దార్ తెలుపుతూ వేసవి ఎండల రీత్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. దీనిలో భాగంగా తహశీల్దార్ కార్యాలయ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ పి.కాంతారావు, ఆర్ఐ రమణ, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. దీనిలో భాగంగా స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎటిఓ కాళీకృష్ణ ఆధ్వర్యంలో బీట్ ద హీట్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు.

# జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం ..

- ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛంధ్ర
- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం
- మే నెల కాన్సెప్ట్ బీట్ హీట్ నేపథ్యంలో "నీరు - మీరు" కార్యక్రమం
- డిఆర్ఓ టి.సీతారామ మూర్తి




**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛత, పచ్చదనం పెంపొం దించే విధంగా చర్యలు తీసు కుంటున్నామని డిఆర్ఓ, టి సీతారామ మూర్తి అన్నారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్లో ప్రతి నెల 3 శనివారం నిర్వహిం చే కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ థీమ్ తో జరిగిన కార్య క్రమంలో డిఆర్ఓ పాల్గొని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. వేసవి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని, ఇందు కోసం ప్రజలకి ఎక్కడికక్కడ చల్లని త్రాగునీటి సరఫరా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా షేడ్స్, త్రాగునీరు, మెడికల్ శిబిరాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్ర మాలు చేపట్టామన్నారు. పశుపక్ష్యాదుల కోసం నీటి తొట్టెలను ఏర్పాటు చేసామన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే నేపథ్యంలో వృద్ధులు, చిన్నారుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసు కోవాల్సి ఉందని, అందులో భాగంగా ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యూ ఎస్, ఎస్.ఈ, బి.వెంకట గిరి, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు, టి. శ్రీనివాసబాబు, పి.శ్రీనివాస్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, జ్యోతి, జెడి వ్యవసాయ శాఖ, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం, మేజర్‌న్యూస్** : పెద్దాపురం మండలం, తిరుపతిగ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,96,710/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.69,735/-లు, కేశఖండన ద్వారా రూ.8,200/-, తులాభారం ద్వారా రూ.400/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.22,935/- మొత్తం రూ.2,97,980/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈకార్యక్రమంలోవేదపండితులు పెద్దింటి నారాయణా చార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న తహశీల్దార్ వెంకటలక్ష్మి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామి వారిని శనివారం పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలోలో వేదపండితులు స్వామివారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో వేదపండితులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# విద్యార్ధులకు పుస్తక పఠనంపై అవగాహన



**పెద్దాపురం,మేజర్‌న్యూస్**:పెద్దాపురం ప్రధమశ్రేణిశాఖా గ్రంధాలయం లో జిల్లా గ్రంధాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం విద్యార్ధులకు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా పుస్తక పఠనం, కథలు చదివి వినిపించడం జరిగింది. దీనిలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి, గ్రంధాలయ ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి, శుభ్రం చేసి, మొక్కలు నాటి, స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాళ్ళపల్లి వెంకటేశ్వరరావు, గ్రంధాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్ధులు, పాఠకులు ఎం.రామారావు, డి.సాయి, బి.అరుణ్, ఎం.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సైనికా..సెల్యూట్



## దివిలిలో తిరంగా ర్యాలీ - పాల్గొన్న ఎమ్మెల్యే, కూటమి నాయకులు

**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** భారతమాతకు జై నినాదాలతో పెద్దాపురం మండలం, దివిలి గ్రామం హోరెత్తింది. భారత సైనికుల సేవలను కీర్తిస్తూ ఉగ్ర మూకల అంతమే తమ సంకల్పం అని నినాదిస్తూ వందలాది సంఖ్యలో త్రివర్ణ పతకాలను చేతపట్టి కథం తొక్కుతూ 100 మీ.ల మువ్వన్నెల జాతీయ జెండాను పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణలు పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ దివిలి గ్రామంలో స్థానిక మెయిన్‌రోడ్ మీదుగా సచివాలయం మీదుగా, బ్రిడ్జి సెంటర్ మీదుగా చంద్రమాంపల్లి హైస్కూల్‌కు చేరుకుంది. అనంతరం ఆర్మీలో పనిచేసి రిటైరన తిరుపతి గ్రామానికి చెందిన కుంచె పాపారావును కూటమి నాయకుల చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, ఎంపిడిఓ శ్రీలలిత, తహాశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, ఎస్సై వి.మౌనిక, టిడిపి నాయకులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు, మొయిళ్ళ కృష్ణమూర్తి, వేలంగి వెంకట్రావు, రేలంగి బుజ్జి, తుమ్మల నాని, కొమ్మిరెడ్డి బుజ్జి, గోపు వల్లయ్య, కందుల విశ్వేశ్వరరావు, చాగంటి బుజ్జి, జల్దాని బాబీ, దూసర్లపూడి యేసుబాబు, దేవళ్ళ సతీష్, దేవళ్ళ బోస్, పచ్చిపాల సతీష్, షమ్మీఖాన్, ఎన్.ఆర్.ఇ.జి.యస్. జెఇ సతీష్ కుమార్, ఎపిఓ సుధీర్, పంచాయతీ సెక్రటరీలు భారీ ఎత్తున ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు. దీనికి ముందుగా స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు.

# ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి


### కమిషనర్ కేతన్ గార్గ్




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వర్షపు నీటి సంరక్షణతో భూగర్భ జలాలు పెరుగుతాయని కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఇంకుడు గుంతలను అధికారులతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నీటి ప్రాధాన్యతను ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు. ఆహార భద్రతకు భరోసా కల్పించడంలో భూగర్భ జలాలది కీలకపాత్ర అని పేర్కొన్నారు. కనుక వర్షపు నీటి సంరక్షణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైతే వర్షపు నీరు నిల్వ ఉండే అవకాశముందో ఆయా ప్రాంతాలను ముందుగానే గుర్తించి.. సమీపంలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాజమహేంద్రవరం నగరంతో పాటు చుట్టూ ఉన్న మరో 10 పంచాయతీలు కలుపుకుని మొత్తం 6,560 ఇంకుడు గుంతలను ఇప్పటికే నిర్మించుకున్నట్లు కమిషనర్ చెప్పారు. కనుక జలం పరంగా భవిష్యత్తులో ఎటువంటి ముప్పు రాకుండా ఉండాలంటే ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా వాననీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తద్వారా భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించినవారవుతామని తెలియజేశారు. కార్యక్రమంలో మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.సీహెచ్.కోటేశ్వరరావు, ఈఈ మాధవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఖండవల్లి గ్రామదేవత పోలేరమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

### -అమ్మవారిని దర్శించుకున్న స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి గ్రామంలో గ్రామ దేవత పోలేరమ్మ వారి జాతర మహోత్సవాలు మే 16వ తేదీ శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగేఈ జాతర మహోత్సవాల్లో మొదటి రోజు మే 16వ తేదీ శుక్రవారం ఖండవల్లి గ్రామంలోని స్త్రీలందరూ తమ గ్రామదేవత పోలేరమ్మ జాతర మహోత్సవం లో భాగంగా అమ్మవారికి చీర సారె సమర్పించారు. అమ్మవారిని నిడదవోలు మాజీ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌బూరుగుపల్లి శేషారావు దర్శించుకున్నారు. ఉత్సవాలలో భాగంగా రెండో రోజు మే 17వ తేదీ శనివారం సేవ గరగలు, మేళ తాళాలు తీన్మార్ డప్పులతో భారీ ఊరేగింపుతో అమ్మవారికి సేవ కార్యక్రమం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మ్యూజికల్ నైట్ గ్రామస్తులను ఎంతగానో అలరించింది. 3వ రోజు భారీ మందు గుండు బాణసంచా కాల్చి అమ్మవారి జాతర మహోత్సవం ఘనంగా జరుపుతామని ఆదివారం నైవేద్యాలు తో జాతర మహోత్సవం ముగుస్తుందని జాతర కమిటీ సభ్యులు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. అమ్మవారి జాతర సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి, తెలంగాణ రాష్ట్రం నుండి ఖండవల్లి గ్రామ ఆడపడుచులు భారీ ఎత్తున తరలిరావడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

## ఈనెల 19 న పిఠాపురంలో పీజీఆర్ఎస్

### -పాడా పీడీ ఏ.చైత్రవర్షిణి



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం ఈ నెల 19 న సోమవారం పిఠాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద గల పాడా కార్యాలయంలో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి పిఠాపురం నియోజక వర్గానికి సంబంధించిన డివిజనల్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు.

# కౌమార దశలో వచ్చే రక్తహీనతపై అవగాహన

### -నల్లాకులవారిపాలెం అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాసం కార్యక్రమం



**పెరవలి, మేజర్‌న్యూస్ :** నల్లాకుల వారిపాలెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కిషోరీ వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెన్లో భాగంగా మే 16వ తేదీ శుక్రవారం నిర్వహించిన మీటింగ్లో ముఖ్య అతిథిగా పెరవలి ప్రాజెక్టు సిడిపిఓ ఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీలక్ష్మి మాట్లాడుతూ కౌమార దశలో వచ్చే రక్తహీనత గురించి కిషోరి బాలబాలికలకు వివరించారు. ఈ వయసులో తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం గురించి తీసుకోకపోవడం వలన వచ్చే రక్తహీనత వల్ల వచ్చేఅనర్థాలు గురించి వివరించారు. దానితో పాటుగా 18 ఏళ్ల నిండకుండా ఆడపిల్లకి 21 సంవత్సరం నిండకుండా మగపిల్లాడికి వివాహం చేసినట్లయితే శిక్షార్హులని అలా చేయడం సాంఘిక దురాచారమని ఇలా చేస్తే పెళ్లి చేసిన వారిపైన, చేసుకున్న వారిపైన, అందరిపైనా కఠిన చర్యలు తీసుకుంటారని సిడిపిఓ శ్రీలక్ష్మి వివరించారు.ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ జయలక్ష్మి, స్థానిక అంగన్వాడీ కార్యకర్త సహాయకురాలు, కిషోర్ బాలికలు, బాలురు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు




**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొత్తపేట పెట్రోల్ బంక్ సెంటర్ (గుర్రాల సెంటర్) లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, కూటమి నాయకులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ యర్రా శ్రీను, డిఇ ప్రకాశరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందుగా స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు.

# స్వచ్ఛత, పచ్చదనం,పరిసరాల పరిశుభ్రత జీవనశైలిలో భాగం కావాలి





**అమలాపురం,మేజర్‌న్యూస్** : నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత, పచ్చదనం, పరిసరాల పరిశుభ్రతను జీవనశైలిలో ఒక భాగంగా అలవర్చుకునే దిశగా అవగాహన పెంచుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాలను సిబ్బందితో సహా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మే నెలలో వేడిని తగ్గించండి ఇతివృ త్తానికి అనుగుణంగా జిల్లావ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ స్థిరత్వం, సమాజ వాతావరణం స్థితిస్థాపనను ప్రోత్సహించే దిశగా కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈమూడవ శనివారం వేడి ప్రభావాలను తగ్గించడానికి ప్రజల్లో అవగాహన పెంచేందుకు కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఇందులో భాగంగాపిల్లల్లో వాతావరణ అవగాహన పెంపొందించడానికి. నీటిని సంరక్షించడానికి కార్యాలయాలు, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలో వర్షపు నీటిని సంరక్షణ నిర్మాణాలను చేపట్టామన్నారు.వృద్ధులు, పిల్లలు, కార్మికులు, బహిరంగ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించామన్నారు. ఉపాధిహామీ పనులు జరుగుతున్న పని ప్రదేశాలు, ఇండ్ల కాలనీలో ఇతర నిర్మాణ పనులు జరుగుతున్న ఆయా ప్రాంతాలలో డ్వామా సంబంధిత శాఖల అధికారులు చలివేంద్రాలు, షెడ్ నెట్లు ఏర్పాటు, వైద్య శిబిరాలను నిర్వహించారన్నారు. భవనాల వేడిని తగ్గించేందుకు జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించేందుకు పైకప్పు తోట పని, తోటల పెంపకం గూర్చి చైతన్య కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు తక్కువ ఆదాయ గృహాల పైకప్పులపై సోలార్ రిఫ్లక్టివ్ వైట్ పెయింట్లను ప్రోత్సహించడం ద్వారా ఇండోర్ ఉష్ణోగ్రతలను తగ్గించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పశువులకు నీటి ఏర్పాట్లను చేయడం, ఉన్న ట్యాంకులను తిరిగి నీటిని నింపటం తదితర చర్యలను పశు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయన్నారు.

పక్షులు, వివిధ జంతువులకు మట్టి గిన్నెలతో నీటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. స్వచ్ఛంద్రా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. జిల్లాను గౌరవ ప్రధానమైన స్థానంలో ఉంచేందుకు, ప్రస్తుత పనితీరు బేరీజు వేసుకుని కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా నిర్వహించామన్నా రు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు బాగా పనిచేసేలా నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, పర్యాటక కేంద్రాలు తదితర ప్రాంతాలలో స్వచ్ఛంద్రా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పట్టణ, గ్రామాలు మంచినీటి ట్యాంకులు క్రమం తప్పకుండా క్లీనింగు, మంచినీటి పరీక్షలు, క్లోరినైజేషన్ చేయాలని వీటికి సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. స్వచ్ఛంద్రా కార్యక్రమాలలో నూటికి నూరుశాతం ప్రగతి సాధించిన గ్రామ పంచాయతీలు, వార్డులు, గుర్తించి వారికి సన్మాన అభినందన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్వచ్ఛంద్రా కార్యక్రమాలలో బాగా వెనుకబడిన గ్రామ పంచాయతీ, వార్డులు గుర్తించి అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యటించి వారు ఎందుకు వెనుకబడి ఉన్నారో కారణాలను అన్వేషించి దిశానిర్దేశం చేసి ఆశించిన ప్రగతిని సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. చివరిగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను సిబ్బందితో ఆమె చేయించారు. ఈ కార్య క్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కె.కాశీ విశ్వేశ్వరరావు, వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్, విదేశీ వ్యవహారాల విభాగం సిబ్బంది నాగేంద్ర, నాగ సుశీల, సెక్షన్ సూపరింటెండెంట్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# దీక్ష నుండి కదలం..హక్కుల సాధన వదలం






**- ఆదివాసీ జేఏసీ డివిజన్ ఛైర్మన్ జల్లి నరేష్**

**చింతూరు, మేజర్ న్యూస్** : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరులో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మూడోరోజు విజయవంతంగా ముగిసాయి. ఈ దీక్షలను ఉద్దేశించి జేఏసీ డివిజన్ ఛైర్మన్ జల్లి నరేష్ ఏ ప్రభుత్వం వచ్చినా ఆదివాసులను మోసం చేస్తూనే ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన ఆదివాసీ మేలుకో నీ హక్కులను కాపాడుకో అనే నినాదంతోపాటు దీక్షల నుండి కదలం హక్కులు సాధన వదలం, ఆదివాసి యువతరం ముందుకెళ్లాలని అయన పిలుపునిచ్చారు.

ఈరోజు దీక్షకు సీనియర్ న్యాయవాదులు ఇల్లా చిన్నారెడ్డి, ఆత్రం నవీన్ దీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ ఈ దీక్షలకు ఆదివాసి సమాజం ఆదివాసి ఉద్యోగులు ఆదివాసి యువతరం నిరుద్యోగులు మహిళలు ప్రతి ఒక్కరి మద్దతు తెలియజేయాలని లేకుంటే ఆదివాసి సమాజం మనుగడే ఉండదని, జాతి సౌలభ్యం కోసం పోరాడే జేఏసీ లాంటి పోరాటసమితికి ప్రతిఒక్కరి మద్దతు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షను స్థానిక చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సందర్శించి నా వంతుగా ట్రైబల్ వెల్ఫేర్ వారికి మీయొక్క డిమాండ్స్‌ను డైరెక్టుగా తెలియజేస్తాం అన్నారు.

దీనికి బదులుగా జేఏసీ నాయకులు పూర్తి ఆదేశాలు వచ్చే వరకు మేము ఈ దీక్ష విరమించబోమని చెప్పటం జరిగింది. అలాగే చిరుమూరు సర్పంచ్ కాకా అరుణ కుమారి దీక్ష శిబిరం వద్దకు వచ్చి ఆదివాసీ జేఏసీ దీక్షలకు తన వంతు పూర్తి మద్దతు ఉంటుంది అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీరబోయిన రామకృష్ణ, అక్కిపల్లి వీరయ్య, అభిరామ్, లక్ష్మణ్, గంగూలీ, పులి శేఖర్, పూజారి రాహుల్, ప్రవీణ్, సాగర్, దుర్గారావు, అంజి, అశోక్, వేణు, పులి కన్నారావు, మూర్రం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో స్నానం చేస్తూ యువకుడు గల్లంతు

- రావులపాలెం బ్రిడ్జి వద్ద మృతదేహం లభ్యం
- ఆత్రేయపురంలో విషాదఛాయలు



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్** : గౌతమి గోదావరిలో శుక్రవారం రాత్రి సరదాగా స్నానం చేస్తూ గల్లంతైన తలపాకల జానీ (20) అనే యువకుడు మృతదేహం అయ్యి తేలాడు. దింతో ఆత్రేయపురం గ్రామంలోను, మృతుడి స్వస్థలం ఉండ్రాజవరం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎస్సై ఎస్.రాము కథనం ప్రకారం మండల కేంద్రం ఆత్రేయపురం వద్ద గౌతమి గోదావరిలో శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా ఉండ్రాజవరంకు చెందిన తలపాకల జానీ (20)అనే యువకుడు స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. జానీ కుటుంబ సభ్యులతో కలిసి ఆత్రేయపురంలో అమ్మమ్మ యార్లగడ్డ చిట్టెమ్మ ఇంటికి శుభకార్యంలో పాల్గొనేందుకు వచ్చాడు. తిరిగి ప్రయాణం అయ్యే తరుణంలో జానీ తన స్నేహితుడితో కలిసి గోదావరికి స్నానానికి దిగాడు. ప్రవాహ వేగం ఎక్కువగా ఉండటంతో కాలుజారి గల్లంతయ్యాడు. ఈ విషయాన్ని స్నేహితులు కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో వారంతా కన్నీరు మున్నీరు అవుతు జానీ ఆచూకీకోసం గాలించారు. ఎస్సై ఎస్.రాము, కూటమి నాయకుడు ముదునూరి రామబద్రరాజు, గ్రామస్తులు మత్స్యకారులతో కలిసి శుక్రవారం రాత్రంతా ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. శనివారంనాడు రావులపాలెం బ్రిడ్జి వద్ద మృతదేహాన్ని గుర్తించారు. ఈసంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ రాము తెలిపారు.

# పరీక్షలు ఏదైనా చేయూతదే విజయం



కాకినాడ, మేజర్‌న్యూస్ : పరీక్షలు ఏదైనాప్పటికీ ఫలితాలు సాధించడంలో రోటరీ చేయూత భవన్‌లో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను నమోదు చేసుకుని విజయ దుందుభి మోగించారని చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం.రవి కుమార్ తెలిపారు. 10వ తరగతి ఫలితాల్లో సెంటు పర్సెంట్ ఉత్తీర్ణత సాధించడం, మద్రాస్ కేంద్రంగా నిర్వహిస్తున్న దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించే హిందీ ప్రాథమిక పరీక్షలోనూ అద్భుత మార్కులు సాధించిన అభినందన కుమార్‌ను పలువురు అందించారు. హైదరాబాదులో జరుగుతున్న బిఎస్ఎఫ్ ప్రవేశ పరీక్షలలో చేయూతతో ఆశ్రయం పొంది విద్య నభ్యసించిన కుమారస్వామి క్వాలిఫై సాధించి ఫైనల్ పరీక్షకు అర్హత సాధించారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థల్లో సభ్యులుగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులచే ఉచిత తరగతులు నిర్వహిస్తూ మంచి ఫలితాలను విద్యార్థులు పొందాలన్న తాపత్రయంతో నిస్వార్థంగా సేవలందిస్తున్నారని రవికుమార్ వివరించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సభ్యులు కూడా తమ వంతు సహకారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తూ రోటరీ చేయూత విద్యార్థులకు ప్రోత్సాహకాన్ని అందించడం వారిలో మరింత మానసిక ధైర్యాన్ని పెంచుతోందని రవికుమార్ చెప్పారు. ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థులకు నూతన పాఠశాల దుస్తులకు అవసరమైన పదివేలు నగదును పోలసానపల్లి కామేష్, హేమమాలిని దంపతులు కార్యదర్శి అలీమ్‌కు అందజేశారని ఆయన ప్రస్తావించారు.విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలన్న ప్రధాన ఆశయంతో పనిచేస్తున్నామని రవికుమార్ చెప్పారు.

# రక్తపోటు నియంత్రణపై అవగాహన తప్పనిసరి



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రక్తపోటు ప్రాణాంతకమైన వ్యాధని ప్రతి ఒక్కరూ వ్యాధి నియంత్రణ చర్యలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నుండి నల్ల వంతెన వరకు ప్రపంచ రక్తపోటు దినోత్సవ ర్యాలీని రక్తపోటు నివారణ చర్యల నినాదాలతో నిర్వహించారు. ఈ ర్యాలీని ఆయన ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ, ప్రతీ ఏడాది మే 17న ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తపోటు స్థాయి సాధారణ స్థాయి కంటే పెరగడాన్నే హైపర్టెన్షన్ అంటారన్నారు. ఇది చాలా ప్రాణాంతకమైన వ్యాధని, అధిక రక్తపోటు లేదా హైబీపీను సైలెంట్ కిల్లరని పిలుస్తారన్నారు. హైపర్టెన్షన్ పై అవగాహన పెంచేందుకు ఈ దినోత్సవాన్ని జరుపు కుంటారన్నారు. హైపర్టెన్షన్‌తో బాధపడుతున్న వారు స్ట్రోక్, గుండె జబ్బులు, మూత్రపిండాల రుగ్మతలు వంటి ఇతర ఆరోగ్య పరిస్థితుల ప్రమాదాన్ని కూడా ఎదుర్కొంటారన్నారు. అధిక ఒత్తిడి రక్తపోటుకు దారి తీయవచ్చునన్నారు. అధిక రక్తపోటు లేదా హైపర్టెన్షన్ గురించి అవ గాహన పెంచడానికి ఈ దినం ఉద్దేశింపబడిందన్నారు. అధిక రక్తపోటు యొక్క ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన పెరగాల్సి ఉందన్నారు. ఈ వ్యాధి మూలంగా తీవ్రమైన తలనొప్పి, ఛాతి నొప్పి, గుండె వేగంగా కొట్టుకోవడం, తల తిరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వికారం, వాంతులు, అస్పష్టమైన దృష్టి లేదా ఇతర దృష్టి మార్పులు, ఆందోళన, గందరగోళం, చెవుల్లో శబ్దాలు, ముక్కు రక్తస్రావం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఆహారంలో ఉప్పును బాగా తగ్గించడం, శారీరకంగా చురుగా ఉండటం, ధూమపానం, మద్య పానాన్ని మానేయడం, బరువు ఎక్కువగా ఉంటే తగ్గించుకోవడం అంటే చర్యలు చేపట్టాలన్నారు. కూరగాయలు, పండ్లు ఎక్కువ తీసుకోవడం, గంటల తరబడి కూర్చోకుండా ఉండటం, నడక, పరుగు, ఈత, డ్యాన్స్ లేదా బరువులు ఎత్తడం లాంటి వ్యాయామాలు చేయాలన్నారు. రక్తపోటు నివారణ మన చేతుల్లోనే ఉందని, ఆరోగ్యకరమైన అలవాట్లతో రక్తపోటును నియంత్రించవచ్చునన్నారు. ప్రజలు వారి రక్తపోటును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడం ద్వారా రక్తపోటును నివారించు కోవచ్చునన్నారు. “మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి ఎక్కువ కాలం జీవించండి” అనే ఇతివృత్తంతో ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. ఈ దినోత్సవం రక్తపోటు పర్యవేక్షణ, సమర్థవంతమైన నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. అందువల్ల, ప్రజలందరూ తమ రక్తపోటు గురించి తెలుసుకోవడం, అవసరమైన చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఎం & హెచ్ఓ సిహెచ్.వి.భరతలక్ష్మి, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమలత, ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది రాఘవేంద్రరావు, వెంకట్ రామకృష్ణ, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ‘ఆదివాసీ’లు రిలే దీక్షలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా ఆదివాసీ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. మెగా డిఎస్సి లో నోటిఫై చేసిన షెడ్యూల్ ప్రాంత పోస్టులకు విడిగా ఏజెన్సీ డిఎస్సీ ప్రకటించాలని ఆదివాసీలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు శనివారం మూడో రోజు కొనసాగాయి. షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చెయ్యాలని, గిరిజన సలహా మండలి(టీఏసి)ని వెంటనే ఏర్పాటు చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాసు దొర విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు రంపచోడవరం డివిజన్ కేంద్రంలో మెగా డీఎస్సీ లో నోటిఫై చేసిన షెడ్యూల్ ప్రాంత పోస్టులకు విడిగా ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించాలని, షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మెగా డీఎస్సీ జీవో 15 రాజ్యాంగ విరుద్ధమని, షెడ్యూల్ ప్రాంతంలో నియామకాలు ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎడ్యుకేషన్ పరిధిలోకి రావని, వెంటనే గిరిజన సలహా మండలి ఏర్పాటు చేసి, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేసి ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలు స్థానిక ఆదివాసులతో భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. 3వ రోజు రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్న వారిలో పొడియం పండు దొర, మడకం ప్రసాద్ దొర, చవలం శుభ కృష్ణ, పండా పవన్ కుమార్ దొర, కంగల అబ్బాయి దొర, బంధం రామకృష్ణ, కంగల గిరిబాబు దొర, మడకం లచ్చన్న దొర, వీక బుల్లి కొండలు, వంతల దుర్గ, బంధం ఆనంద్, కుంజం రామకృష్ణ, చవలం వెంకన్న దొర, సంఘ నాయకులు పాలొన్నారు.

# పలు సిసి, డబ్ల్యూబియం రోడ్లను ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ గ్రామాల రూపురేఖలను మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శనివారం ద్రాక్షారామ గ్రామంలో నిర్మాణం పూర్తయిన పలు సిసి, డబ్ల్యూబియం రోడ్లను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గతంలో గ్రామాలు పట్టణాలలోని రోడ్లన్నీ గుంతల మయంగా తయారయ్యాయి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లన్నింటినీ నూతనంగా నిర్మిస్తూ వస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధికంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ఎక్కువగా అభివృద్ధి జరిగిందన్నారు. ద్రాక్షారామ గ్రామంలో సుమారు 56 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో పలు సిసి డబ్ల్యూబియం రోడ్లనుశనివారం ప్రారంభించడం జరిగిందన్నారు.ద్రాక్షారామ గ్రామంలో అడబాల లక్ష్మీ ఇంటి నుంచి కేసనకుర్తి వెంకటేశ్వరరావు ఇంటి వరకు, కర్రీ నాగమణి ఇంటి నుండి పాత పబ్లిక్ లెట్రిన్స్, షేక్ మహబూబ్ బాషా ఇంటి నుండి శీలంశెట్టి సుబ్బారావు షాపు వరకు సీసీ రోడ్లు, డ్రైన్లు.. వెల్ల, ద్రాక్షారామ పిఆర్ రోడ్డు నుండి ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్, పిఆర్ బిటి రోడ్డు నుండి డంపింగ్ యార్డ్ వరకు డబ్ల్యూబియం రోడ్‌లను నూతనంగా నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ్యోతి, పిఆర్ఏఈ యేసు రత్నం, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లిఅరుణ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ళలో ఎసిఎం ఇండోర్ స్ప్రేయింగ్



**అమలాపురం, మేజర్‌న్యూస్ :** అమలాపురం పట్టణ మరియు రూరల్ పరిధిలో, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ మరియు బిసి సంక్షేమ హాస్టల్స్ నందు జిల్లా మలేరియా అధికారి ఎన్.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఎసిఎం ఇండోర్ స్ప్రేయింగ్ అన్ని గదులు యందు పిచికారి చేయడం జరిగింది. దీని ద్వారా దోమలను నివారించి విద్యార్థులకు దోమలద్వారా వచ్చే వ్యాధులు రాకుండా చేయటమే ప్రభుత్వ లక్ష్యమనిఈ సందర్భంగా మలేరియా అధికారి నక్క వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఎన్.వి.రామారావు, ఎస్.రాజబాబు, ఫైలేరియా ఇన్స్పెక్టర్ ఎస్.సత్యనారాయణ, పేరూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రసూపర్వైజర్ ఆర్.కామేశ్వర రావు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ ట్రాఫిక్-1 పిఎస్ పోలీసులు శనివారం కాకినాడ - ఫ్రిష్ మార్కెట్ రోడ్ నందు నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపైన, హెల్మెట్ వాడకం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటార్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ వారు జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని, మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, రాష్ అండ్ నెగ్లిజెన్స్‌గా డ్రైవ్, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పని పాటించాలని, ఎం.వి. యాక్ట్ కొత్తచట్టం ప్రకారం తప్పు చేసిన వాహన దారులకు భారీజరిమానాలు విధించబడునని తెలియ జేయడం జరిగినది. ఈకార్యక్రమం నందు ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్, ఆర్ఎస్ఐ కె.సురేష్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిడుగుపాటు బాధితులకు నిత్యావసరాల అందజేత



**అల్లవరం, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం తూర్పులంక గ్రామంలో ఇటీవల పిడుగుపాటుకు గురై మంద వీర వెంకట సత్యనారాయణ అండ్ బ్రదర్స్‌కి సంబంధించిన ఇల్లు పూర్తిగాఅగ్నికి ఆహుతి అయిపోయినది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మానవత దృక్పథంతో స్పందించి బొమ్మి నరసింహమూర్తి మంగాయమ్మ ట్రస్ట్ ద్వారా బాధితులకు బియ్యం బస్తాలు, నిత్యవసర వస్తువులు, వంట సామాగ్రి, బట్టలు, కూరగాయలు అందించారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ బాధితులకు తక్షణమే నూతన గృహాన్ని మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల అధ్యక్షులు ఇళ్ల శేషగిరిరావు, స్థానిక సర్పంచ్ కదలి గంగాజలం, రేవు శ్రీనివాసరావు, మల్లవరపు శ్రీను, బుంగ ఆనంద శేఖర్, గ్రామ కమిటీ సభ్యులు గెద్దాడి సింహాద్రి, కట్టా నరేష్,కట్టాశ్రీను,బొంతు సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి సంఘీభావంగా 18న మానవహారం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : భారత సైన్యానికి సంఘీభావంగా రంపచోడవరంలో ఈనెల 18వ తేదీన మానవహారం నిర్వహించ తలపెట్టినట్టు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి తెలిపారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా నిర్వహించే తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. వేద పండితులకు, దైవజనులు,ఇమాములకు ప్రత్యేక ఆహ్వానాన్ని తెలియజేసారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంఅని మరొకసారి నిరూపిస్తూ కదలి రావలసిందిగా రంపచోడవరం నియోజకవర్గం హిందూ, ముస్లిం, క్రైస్తవ బంధు మిత్రులందరికీ ఆహ్వానాన్ని తెలియజేసారు. వేలాది మందిగా కదలివచ్చి, భారతదేశం సైన్యం ఔనత్యాన్ని చాటుదామని పిలుపునిచ్చారు. 18వ తేది మధ్యాహ్నం 3:30 గంటలకు రంపచోడవరంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సాయి నగర్ సెంటర్ వరకు, తర్వాత అంబేద్కర్ సెంటర్ లో మానవహారం నిర్వహిస్తున్నామని తెలిపారు. రంపచోడవరం - ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయం నుంచి సాయి నగర్ సెంటర్ వరకు, తదుపరి అంబేద్కర్ సెంటర్ లో మానవహారం నిర్వహించబడును.

20న తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు .. తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు రంపచోడవరంలోఈనెల 20వ తేదీన నిర్వహించనున్నామని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి శనివారం తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నిర్వహించే మహానాడును తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ ఆధ్వర్యంలో రంపచోడవరం డివిజన్ కేంద్రంలో మినీ మహానాడు పండుగను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాబట్టి మన మినీ మహానాడుకు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు. 20వ తేదీ మంగళవారం, ఉదయం 9:00 గంటల నుంచి, భాను కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

# మోతుగూడెంలో కుట్టు మిషన్ల కేంద్రాన్ని ప్రారంభించిన ఐటీడీఏ పీవో అపూర్వభరత్





**చింతూరు, మేజర్‌న్యూస్** : చింతూరు మండలంలోని మోతుగూడెం మేజర్ గ్రామపంచాయతీలో శనివారం ప్రాథమిక పాఠశాలలో చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ మహిళకు కుట్టు మిషన్ల కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో బస్సు స్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవనందున రోడ్డుమీదికి ము రుగునీరు రావటం చూసిన ప్రాజెక్ట్ అధికారి అక్కడున్న ప్రజలకు హామీ ఇచ్చారు. వెంటనే డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహన్, డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి, సర్పంచ్ ఆకేటి సీత, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, ఏపీ జెన్కో ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ, సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నకామేశ్వరరావు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రామ్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి, ఏఎన్ఎమ్‌లు, ఆశ వర్కర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి ఆక్రమణలకు స్వస్తి

## - జడ్పీ సెంటర్‌లో కట్టడాలు తొలగింపు







**కాకినాడ,మేజర్‌న్యూస్** : సమస్యలపై నిత్యం సామాన్య ప్రజలే కాదు... ప్రజలతో ఓట్లు వేయించుకుని గెలిచిన ప్రజాప్రతినిధులు కూడా సమస్యలపై దృష్టి సారించాల్సి వుంది. కానీ నేడు ఆవేమీ పట్టడం లేదు. నిత్యం రద్దీ ప్రాంతాల్లో ప్రతినిత్యం ఏదో ఒక చోట ఆక్రమణలకు గురవుతున్నాయి. రాజకీయ పలుకుబడి కారణంగా ఏళ్ల తరబడి ఈఆక్రమణలు కొనసాగుతున్నాయి. వీటిపై స్పందించిన ప్రజలు అధికారులకు గ్రీవెన్సు ద్వారా ఫిర్యాదు చేయాల్సి వస్తుంది. అలా చేస్తుంటే సదరు ఫిర్యాదుదారునికే ఎందుకు ఫిర్యాదు చేశారంటూ ఫోను ద్వారా బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలు కోకోల్లలు. కాకినాడలో అత్యంత రద్దీ ప్రాంతంగా పిలవబడుతున్న కాకినాడ జడ్పీ సెంటర్ నిత్యం ఎంత రద్దీగా ఉంటుందో తెలిసిందే. జిల్లా కలెక్టర్ సైతం ఇదే మార్గంలో కలెక్టరేట్ చేరుకునే సమయంలో ట్రాఫిక్ రద్దీ కలుగుతోంది. ఈమార్గంలో గత కొంతకాలంగా జ్యూస్ సెంటర్ దుకాణాలు రద్దీకి కారణంగా మారాయి. దీంతోపాటు కలెక్టరేట్ వెనుకగేటు చేరుకునే ప్రాంతమైన పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటరువద్ద కూడా పలువురు పళ్ల దుకాణదారులు రోడ్డుకు అడ్డంగా నిలబడి తమ వ్యాపారాలు సాగిస్తూ ప్రజలను, వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఈ విషయంపై ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతూ తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని రాము గత ఏప్రిల్ 8న కలెక్టరేట్ గ్రీవెన్సుకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు, మున్సిపల్ అధికారులు ఆయా ప్రాంతాల్లో ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఆక్రమణలను తొలగించారు. సమస్య పరిష్కారానికి సహకరించిన పోలీసులకు, మున్సిపల్ అధికారులకు పితాని కృతజ్ఞతలు తెలియచేశారు.

# వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి






**రంపచోడవరం, మేజర్ న్యూస్** : వేసవి కాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రంపచోడవరం ఎంపీడీవో సుండం శ్రీనివాసు దొర సూచించారు. రంపచోడవరం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం సర్పంచ్ మంగా బొజ్జయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుండం శ్రీనివాసు దొర మాట్లాడుతూ ఎండ నుండి రక్షణ కొరకు ముందు జాగ్రత్తలు పాటించాలని, మొక్కలు నాటడం వల్ల ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలుగుతుందని అన్నారు. అలాగే ఎండలు తీవ్రత దృష్ట్యా వెయిటింగ్ హాల్ ఏర్పాటు, చలివేంద్రాలు ఏర్పాటు చేపట్టాల్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ పశు సంరక్షణ శాఖ షేక్ అహ్మద్ షరీఫ్, డివిజనల్ అభివృద్ధి అధికారి కె.కోటేశ్వరరావు, డివిజనల్ పంచాయితీ అధికారి కె.యు.ఆర్.ఎల్. పద్మజ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుండం శ్రీనివాసు దొర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయితీరాజ్ పి.వెంకటరమణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.డబ్లు.ఎస్.టి. సుబ్బారావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.డబ్ల్యూ.ఎస్. ఎం.సురేష్, పంచాయితీ కార్యదర్శి ఎన్.రమేష్, వార్డు సభ్యులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జెఎన్‌టియుకె ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'





**కాకినాడ, మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతీ నెలా 3వ శనివారం నిర్వహిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం ఉదయం జెఎన్‌టియుకె ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం "నీరు-మీరు" థీమ్‌తో ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ &టెక్నాలజీ (ఐఎస్‌టి) సమీపంలోని జంగిల్ బుక్ వద్ద గల చెరువును ఎన్‌సిసి యూనిట్ కేర్ టేకర్ డా.టి.లక్ష్మణ కిశోర్ మరియు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు శుభ్రం చేశారు. వ్యర్థ జలాల పునరుద్ధరణ, పునర్వినియోగం ద్వారా భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గడంతో పాటు నీటి లభ్యత పెరుగుతుందని డా. టి.లక్ష్మణ కిశోర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన మరియు బోధనేతర సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలి








- ఇంటి శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి
- ప్లాస్టిక్ వాడకమే క్యాన్సర్‌కు ప్రధాన కారణం
- రామచంద్రపురం నియోజకవర్గంలో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తాం
- పరిసరాల పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికులది కీలకపాత్ర
- స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్** : ప్రజలందరూ తమ ఇళ్లను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గంలో మంత్రి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మొదటగా రామచంద్రపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పురపాలక సంఘం నుండి రాజగోపాల్ సెంటర్ వరకు పరిసరాల పరిశుభ్రతపై ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని మంత్రి ప్రారంభించారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ద్రాక్షారామ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పేరుతో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతుందన్నారు. ప్రజలందరూ తమ ఇళ్లను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా దోమలు పెరిగి డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. ప్రజలు ఇటువంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంలో తమ వంతు బాధ్యత వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు కీలకంగా వ్యవహరించాలన్నారు. గతంలో దోమ కుడితే మనిషి చనిపోయే పరిస్థితుల నుంచి మనిషిని మరో మనిషి ముట్టుకుంటే చనిపోయే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు.

ప్లాస్టిక్ కారణంగా ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. వేడి ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో ఉంచి తినడం మూలంగా క్యాన్సర్ వస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్న నేపథ్యంలో ప్రజలు పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని.. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు.

ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మే నెల కు "బీట్ ద హీట్" అనే ఇతివృత్తంతో కార్యక్రమాలు నిర్వహించమని ఆదేశించిందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పక్షులకు, వీధి జంతువులకు వేసవి సమయంలో మానవతా దృక్పథంతో నీరు అందించేలా ప్రజలు తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

అనంతరం ద్రాక్షారామ గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులచే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామంటూ స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా ద్రాక్షారామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను మంత్రి శాలువా కప్పి సన్మానించారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంత్రి ఓ మొక్కను నాటారు. అనంతరం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ద్రాక్షారామ గ్రామంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి మంత్రి స్వయంగా స్థానికులకు మజ్జిగను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ్యోతి, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడల స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర





ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని 17 గ్రామాల్లో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తు సచివాలయ, వైద్య, ఉపాధి హామీ సిబ్బంది ర్యాలిలు నిర్వహించారు. ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయములో బీట్ ది హీట్ అనే థీమ్ కార్యక్రమము నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ యం.వి.రామారావు ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకటరామన్, సర్పంచ్ గెడ్డం సుధా పాల్గొని కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవంపాటించాలని,మంచి ఆలోచనల తో ప్రజలు ముందుకు సాగాలనీ, అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. "బీట్ ది హీట్" అనే థీమ్‌లో భాగంగా వడదెబ్బ నుండి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించుకోవాలని, మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద ముప్పు కాలుష్యం అని, విసర్జిత పదార్థాల ద్వారా నగరాల్లో ఉత్పత్తయ్యే వ్యర్థాలకు చాలా వరకు ప్లాస్టిక్ ఒక కారణము అని, ఇది పర్యావరణ కాలుష్యానికి కారణమవుతుంది అని, ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్లాసిక్ సంచుల వినియోగాన్ని నిషేదించి చేనేత సంచులను వాడాలని సూచించారు. మెర్లపాలెంలో సర్పంచ్ మెర్ల రాము, ఎంపీటీసీ మెర్ల వీరబాబు ఆధ్వర్యంలో స్వర్ణాంద్ర స్వచ్ఛ ఆంద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులచే పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చలివేంద్రం ప్రారంభించి, ఉపాధి హామీ శ్రామికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేసారు. ఎపిఓ, విజయా రెడ్డి, ఎపియం, ఆర్.యం.డి. గంగాధర్, కార్యదర్శి, షేక్ షమీర్ వల్లి, సీనియర్ అసిస్టెంట్ పి.అనిల్ కుమార్, టిపిస్టు, పి.పురుషోత్తమరావు, టెక్నికల్ అసిస్టెంట్ లు, వెలుగు సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలు ఎండ తీవ్రతపై జాగ్రత్తలు వహించాలి



**ఆలమూరు, మేజర్ న్యూస్** : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో ఏ రాజు అన్నారు. ఆయన శనివారం మండల కేంద్రమైన ఆలమూరులో శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం వద్ద స్థానిక కూటమి నాయకులతో కలిసి ఉపాధి హామీ కూలీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన కూలీలు ఉదయం 11 గంటల లోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు చేయడం మంచిదన్నారు. తలకు ఎండ తగలకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచినీరు, నిమ్మరసం మజ్జిగ వంటి చల్లని పానీయాలు స్వీకరించాలన్నారు. తెలుపు రంగు దుస్తులను ధరించడం వలన ఎండ నుంచి కొంత రక్షణ లభిస్తుందన్నారు. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తూ ఎండ నుండి ఉపాధి కూలీలకు రక్షణ కల్పించేందుకు తర్పాలిన్లతో తాత్కాలిక నీడను ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా, ఉప సర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం, ఈదల సత్తిబాబు,వంటిపల్లిసతీష్,ఈదలనల్లబాబు, రామానుజుల శేషగిరిరావు,చల్లా బాబి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, అనసూరి గోవిందరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



**అన్నవరం,మేజర్‌న్యూస్**: కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ శ్రీ స్వామి వారి సన్నిది లో శనివారం కావడంతో ఘనంగా ప్రాకార సేవ నిర్వహించారు. ముందుగా అర్చకులు సత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ భక్తులనామస్మరణతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ ప్రధాన, దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, అర్చకులు, అర్చకులు, మరియు దేవస్థానం సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్త జనంతో పులకించిన వాడపల్లి వెంకన్న పుణ్యక్షేత్రం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి పుణ్యక్షేత్రం శనివారం భక్తజనంతో పులకించింది. రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు గోవిందా ముకుందా అంటూ స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. బయట నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు మజ్జిగ ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు.

ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. శనివారం స్వామివారి ఆదాయం రూ.53 లక్షలు సమకూరింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.